విద్యార్థుల భవిష్యత్‌కు
ఉపాధ్యాయులు కృషి చేయాలి
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 13: విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులకు యాదయ్య, శ్రావణ్‌రెడ్డి, వీరేశమప్ప, జగదీశ్వరప్ప, శ్రీధర్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, బాల్‌రాజు, శ్రీకాంత్‌రెడ్డి, మండల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 13: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ పరిధిలోని గురుకుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విద్యులత, ఎస్‌జీఎఫ్ జోనల్ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బాలయ్య, ఎజ్కెల్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజు, యాదయ్య, తిరుపతిరెడ్డి, ఆంజనేయులు, నవీన్ పాల్గొన్నారు.

వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలి

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 13: వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని నేషనల్ హైవే 163 పై రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశ్‌తో కలిసి రోడ్డుపై, యూటర్న్‌ల వద్ద, మూల మలుపులు, విలేజీ గేట్ల వద్ద వాహన ప్రమాదాలు జరుగకుండా ట్రాఫిక్ బోలార్డ్స్ ఏర్పాటు చేశారు. వారి వెంట చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఆమనగల్లు, సెప్టెంబర్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల మాజీ జడ్పీటీసీ నేనావత్ అనురాధ విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ అనురాధ మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా చేస్తున్న ధర్నాలను ఉక్కుపాదాలతో అణిచివేస్తుందన్నారు. అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని ఆమె మండిపడ్డారు. సమావేశంలో మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కార్యానిర్వాహక అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రఘు, సురేందర్‌రెడ్డి, బాలస్వామి, పంతునాయక్, రమేశ్‌నాయక్, వెంకటేశ్, ప్రసాద్, రమేశ్‌నాయక్, యాదయ్య, పరమేశ్, గణేశ్, భాస్కర్, శివకుమార్, ఆనంద్, గణేశ్ ఉన్నారు.

నాయకుల అరెస్ట్ సరికాదు

మాడ్గుల, సెప్టెంబర్ 13: రాష్ట్రంలో ఎమ్మెల్యేల అరెస్టులతో ప్రజాస్వామ్యం ఖూని అవుతుందని మాజీ ఏఎంసీ డైరెక్టర్ సురమల్ల సుభాష్ అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై పోలీసుల సమక్షంలోనే దాడి చేయడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. సమావేశంలో యాదయ్య, మహేశ్ పాల్గొన్నారు.

ఆస్తి కోసమే సోదరుడి హత్య

వివరాలను వెల్లడిస్తున్న సీఐ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్13 : ఆస్తి కోసమే తన సోదరుడిని హత్య చేసిన విషాద ఘటన షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే పట్టణ సీఐ విజయ్‌కుమార్ కథనం మేరకు ఫరూఖ్‌నగర్ మండలంలోని దూసకల్ గ్రామానికి చెందిన కేశమోని కృష్ణయ్య, చంద్రయ్య ఇద్దరు అన్నదమ్ములు, కృష్ణయ్యకు సంతానం కలగలేదు. కొంత కాలం క్రితం కృష్ణయ్య భార్య అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో ఎలాగైనా తన సోదరుడైన కృష్ణయ్యను హతమార్చి ఆస్తిని కాజేయాలని చంద్రయ్య పథకం పన్నాడు. ఈ నేపథ్యంలోనే కృష్ణయ్య ఇంటికి చంద్రయ్య మద్యం తీసుకొని వెళ్లి ఫుల్‌గా మద్యం తాగించాడు. అనంతరం బైకుమీద కృష్ణయ్యను గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు తీసుకెళ్లి చెరువులో తోసి హతమార్చాడు. మృతుడి ఇంట్లో ఉన్న రూ.31,500 నగదుతో పాటు 3తులాల బంగారం, భూమి పాస్‌పుస్తకాలు, ప్రామిసర్ నోటు తదితర వాటిని తీసుకెళ్లాడు. మరసటి రోజు ఎప్పటిలాగే కృష్ణయ్య ఇంటికి వచ్చి తన సోదరుడు కనిపించడం లేదని మృతుడి అత్త బాలమణికి సమాచారం అందించాడు. బాలమణి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ నెల 11న కృష్ణయ్య మృతదేహాన్ని చెరువులో పోలీసులు గుర్తించారు. అనుమానితుడిగా ఉన్న చంద్రయ్యను విచారించగా నేరం అంగీకరించాడని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రూ.31500 నగదు, ప్రామిసర్‌నోటు, బాండ్ పేపర్, బైకును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 13: గత నెలలో తలకొండపల్లి మండలంలో జరిగిన బ్యాటరీల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఎస్ఐ శ్రీకాంత్ వివరాల ప్రకారం... గత నెల 25న మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో కొంతమంది రైతులకు చెందిన ట్రాక్టర్లు, టిప్పర్ బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్ పర్యవేక్షణలో సీసీఎస్ పోలీసుల సహకారంతో ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో దొంగతనానికి పాల్పడ్డ వారి ఆచూకీని గుర్తించారు. హైదరాబాద్‌లోని చంద్రాయణగుట్ట, ఫలక్‌నూమా, బండ్లగూడ ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి బ్యాటరీలను చోరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సయ్యద్ ఇర్ఫాన్ హుస్సేన్‌ను అదుపులోకి తీసుకోగా, మిగతా ఇద్దరు మహమ్మద్ అరాల్సం అహ్మద్, మహమ్మద్ ఇబ్రహీం అహ్మద్ పరారీలో ఉన్నారని వివరించారు.

షాబాద్‌లో పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మాడ్గుల పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

అడుగడుగునా అరెస్టులు

మాజీమంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్న బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయా నియోజకవర్గాల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్‌స్టేషన్ల ఎదుట పెద్ద ఎత్తున ధర్నాతో పాటు నినాదాలు చేశారు. రాష్ట్రంలో దుర్మార్గ పాలనను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాచారంలో బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

కడ్తాల్: మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

షాద్‌నగర్‌రూరల్ : కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేటలోని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్‌ను తన స్వగృహంలో పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్టు చేశారు. అదే విధంగా షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్లను, నాయకులను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా

ఇబ్రహీంపట్నం : నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు జగదీశ్వర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావులను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి వెంట బీఆర్ఎస్వీ నాయకులు వినోద్, కరుణాకర్, సురేశ్, జలందర్‌నాయక్, శివ, శ్రవణ్‌కుమార్, రవి, నర్సింహ, శ్రవణ్, భరత్ ఉన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల మండల బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, డైరెక్టర్లు వెంకటేశ్, పామెన మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణచారి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి రామ్ ప్రసాద్, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఘనీ, యువనాయకులు శేఖర్, నాయకులు సత్తి, ఎల్లయ్య, మల్లేశ్, ప్రేమ్, రవీందర్ ఉన్నారు.

మంచాల : మండల పరిధి వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఉదయం నుంచే ముందస్తుగా అరెస్ట్ చేసి మంచాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్, బీఆర్ఎస్ నాయకులు బహదూర్, పుల్లారెడ్డి, బద్రినాథ్‌గుప్తా, జానీపాషా, రాము, శేఖర్, జగన్‌రెడ్డి, జంగయ్య ఉన్నారు.

కాంగ్రెస్‌వి రాక్షస పాలన

యాచారం : రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని రాక్షస పాలన అని బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాజు అన్నారు. హరీశ్‌రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తారని భావించిన పోలీసులు బీఆర్ఎస్ నేతలను శుక్రవారం ముందస్తు అరెస్టులు చేసి యాచారం పోలీస్‌స్టేషనకు తరలించారు. హైదరాబాద్ గ్రీన్

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు పోలీస్‌స్టేషన్లకు తరలించిన పోలీసులు అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా, నిరసన కార్యక్రమాలు

ఫార్మాసిటీ పోలీసులు సైతం బీఆర్ఎస్ నాయకులను మందస్తుగా అరెస్టు చేశారు. అరస్టయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఖాజు, యాదయ్య, సంపత్, శ్రీనివాస్, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, ప్రవీణ్ ఉన్నారు.

షాబాద్‌లో ..

షాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటి ముట్టడికి హైదరాబాద్ వెళ్తున్న షాబాద్ మండలంలోని హైతాబాద్, సంకెపల్లిగూడ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులను సీఐ కాంతారెడ్డి, ఎస్ఐలు నవీన్‌రెడ్డి, సంతోష్ తమ సిబ్బంది వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో షాబాద్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఏండీ చాంద్‌పాషా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదయ్య, మాజీ సర్పంచులు పి. దర్శన్, శేఖర్, దర్శన్, రాజుగౌడ్, పార్టీ నాయకులు రాజేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, గోపాల్, వెంకటయ్య, రాఘవేందర్, కార్యకర్తలు ఉన్నారు.

ఆమనగల్లు/ మాడ్గుల : ఆమనగల్లు, మాడ్గుల మండలాల్లో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకొని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అరెస్టయిన వారిలో ఆమనగల్లు బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మాడ్గుల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్, నాయకులు లాలయ్యగౌడ్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

పెద్దఅంబర్‌పేట: మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపుమేరకు సైబరాబాద్ కమిషనరేట్ ముట్టడికి వెళ్తున్న పలువురు బీఆర్ఎస్ నాయకులను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు దేశారం రాఘవేందర్‌గౌడ్, నాయకులు దూసరి యాదయ్యగౌడ్, దర్శన్‌గౌడ్‌ను ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కడ్తాల్ : మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ నియంత పాలనను వ్యతిరేకిస్తూ, నిరసన తెలపడానికి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్దకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డగించారు. వారిని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, మాజీ సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, యాదయ్య, నర్సింహగౌడ్, లోకేశ్‌నాయక్, సాయిలు, కస్నానాయక్, దేవానాయక్, మాజీ ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, రంగయ్య, రమేశ్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, శ్రీను, వినోద్, పాండు, నాయకులు నర్సింహ, బాలకృష్ణ, శ్రీను, పర్వతాలు, గోపాల్, రమేశ్, జితేందర్‌రెడ్డి, కృష్ణయ్య, ప్రశాంత్, భాస్కర్, గణేశ్, యాదయ్య, కుమార్, వెంకటేశ్, ఆంజాద్, బాబా, మల్లేశ్, అంజి, శ్రీకాంత్, గిరి, రామకృష్ణ, జైపాల్, రవి, వెంకటయ్య, చందు, లక్ష్మణ్, రాజు, అర్జున్, యాదగిరి, కిషన్, జగన్, జమీల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన మంచాల పోలీసులు

షాబాద్ మండలం హైతాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన దృశ్యం

అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలతో పోలీసులు

సీతారాం ఏచూరికి నివాళి

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 13: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వామపక్ష పార్టీలకు తీరని లోటని సీపీఎం ఆమనగల్లు ఏరియా కన్వీనర్ వెంకటయ్య అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట్‌లో ఏచూరి చిత్రపటానికి సీపీఎం నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్, నాయకులు శ్రీనివాసులు, కుమార్, దస్తగిరి పాల్గొన్నారు.

మొయినాబాద్ : సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సీపీఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు మోహన్‌రావు, కార్యదర్శులు గోపాల్, శేఖర్, కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు చాంద్‌పాషా పాల్గొన్నారు.

యాచారం : మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.అంజయ్య, ఆలంపల్లి నర్సింహ్మ, బ్రహ్మయ్య, పెద్దయ్య, చందునాయక్, జంగయ్య, శ్రీమన్నారాయణ, వినోద్, భూషన్ పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట: మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు సమీపంలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్3లో శుక్రవారం సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, నవనీత, అరుణ, యాదగిరి, మధు, ప్రసాద్, నిరంజన్, సైదులు, సుజాత, దేవమ్మ, వినోద్, వీరేశ్, క్రాంతి, సుభద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

మహేందర్ (ఫైల్)

నందిగామ, సెప్టెంబర్13 : ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధి చేగూరులో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంగరి మహేందర్(20) గురువారం రాత్రి బయటకు వెళ్లి వస్తాను అని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం వెతకగా గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీకి తరలించారు. మృతుడి తండ్రి నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందిగామ సీఐ ప్రసాద్ తెలిపారు.

చెక్కు అందజేత

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన వారికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన డ్రాలో మండల పరిధిలోని కనకమామిడి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రుచిత గెలుపొందారు. ఆమెకు శుక్రవారం మొయినాబాద్ పీహెచ్‌సీలో చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అన్నపూర్ణ, సీహెచ్‌వో వెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

- మొయినాబాద్, సెప్టెంబర్13

సీఎం సహాయనిధి పేదలకు భరోసా

మున్సిపాలిటీ పరిధికి చెందిన ప్రవీణ్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా, ఈ మేరకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె అయిలయ్య బాధితుడికి అందజేశారు. అదే విధంగా కమ్మగూడకు చెందిన ఆరోగ్యమ్మకు రూ.54 వేలు, రాజేందర్‌కు రూ.45 వేలు, సుధకు రూ.16వేల చెక్కును ఆయన అందజేశారు.

- తుర్కయాంజాల్, సెప్టెంబర్ 13

శ్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేస్తాం

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 13: తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని సర్వే నెంబర్ 212లో శ్మశాన వాటిక స్థలం కబ్జాకు గురి అవుతుందనే ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి సర్వే నెంబర్ 212ను మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి కృష్ణకుమారితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అనంతరెడ్డి మాట్లాడుతూ శ్మశాన వాటిక స్థలాన్ని పూర్తి స్థాయిలో సర్వే చేసి నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నివేదిక వచ్చే వరకు 212లో జరిగే రోడ్డు పనులను నిలిపివేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో ఓటరు జాబితా
మార్పులు, చేర్పులకు అవకాశం

యాచారం, సెప్టెంబర్13 : ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీవో శ్రీలత సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో 24గ్రామాలకు చెందిన నూతన ఓటరు జాబితాను వార్డుల వారీగా శుక్రవారం అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఎంపీవో శ్రీలత మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నూతన ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వార్డుల వారీగా తమ పేర్లతో పాటు ఇతరత్రా వివరాలను చెక్ చేసుకోవాలన్నారు. తప్పులు ఉన్నట్లు గుర్తించిన వారికోసం, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం ఈనెల 14నుంచి 21వరకు మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈనెల 19న మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మొయినాబాద్ : పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ఓటరు ముసాయిదా జాబితాను అధికారులు విడుదల చేశారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఒక కుటుంబ సభ్యులంతా ఒకే వార్డులో వచ్చే విధంగా మెర్జింగ్ చేశారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని 14గ్రామపంచాయతీలకు సంబంధించిన వార్డుల వారీగా ఓటర్ లిస్టు ముసాయిదాను శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో వెంకటమ్మ నోటీసుబోర్డుపై ప్రదర్శించనున్నట్లు ఆమె తెలిపారు.

పంటల పరిశీలన

మొయినాబాద్, సెప్టెంబర్13: రాజేంద్రనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలాయ శాస్త్రవేత్తలు శుక్రవారం మండల పరిధిలోని అజీజ్‌నగర్, ఎన్కేపల్లి గ్రామాల్లో పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త మల్లయ్య, ఏరువాక కేంద్రం తాండూరు కో ఆర్డినేటర్ టి.లక్ష్మణ్, శాస్త్రవేత్త సి.యమూనా ఆ గ్రామాల్లో పరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. పంటల సాగుపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. వారితో పాటు వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారి సునిల్ ఉన్నారు.